
www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 15 మార్చి 2024







# రాజకీయ సినిమా






# అభినయ శోభనీయం..

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 15 మార్చి 2024

# రాజకీయ సినిమా

తెరకెక్కని శపథం
పొలిటికల్ మూవీ ఆశల్లో ఏపీ నేతలు
బెడిసికొట్టినట్టే

రకరకాల జోనర్లలో గొప్ప గొప్ప చిత్రాలు చేసి దేశ వ్యాప్తంగా గుర్తింపును తెచ్చుకున్న దర్శకుడు రాంగోపాల్ వర్మ. కెరీర్ ఆరంభంలోనే ట్రెండ్ సెట్టింగ్ మూవీలు చేసిన ఆర్జీవీకి ఇటీవల రెండు సినిమాలు పెద్ద షాక్ ఇచ్చాయి. ఏపీ సీఎం జగన్ కోసం తీసిన రెండు సినిమాల వ్యూహాలు బెడిసికొట్టి.. బొక్కాబోర్లా పడ్డాయి. నిజానికి, ఈ మధ్య కాలంలో మాత్రం కాంట్రవర్సీ చిత్రాలతో ఆర్జీవీ రచ్చ లేవుతున్నాడు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని పాలిటిక్స్ మీద ఎక్కువగా ఫోకస్ చేశాడు. ఏపీ సీఎం జగన్ కోసం అన్నట్టే సినిమాలు తెరకెక్కించారు.

ఏపీ పాలిటిక్స్పై ఎన్నో చిత్రాలను రూపొందించిన రాంగోపాల్ వర్మ.. తాజాగా 'వ్యూహం', 'శపథం' చిత్రాలను తీశాడు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడు, ఇప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎదుర్కొన్న పరిస్థితుల ఆధారంగా ఈ సినిమాలు రూపొందించాడు. ఇందులో 'వ్యూహం' ఇటీవలే విడుదలైంది. చాలా కారణాలు, రకరకాల అడ్డంకుల మధ్య విడుదలైన వ్యూహం ఒక్కసారిగా బెడిసి కొట్టింది. రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రాలకు గతంలో కూడా ఎన్నో అడ్డంకులు వచ్చాయి. దీంతో పలుమార్లు సినిమాలు వాయిదా పడ్డాయి. చివరికి 'వ్యూహం' సినిమాను ఫిబ్రవరి 23వ తేదీన, 'శపథం' చిత్రాన్ని మార్చి 1న విడుదల చేస్తామని ప్రకటించాడు. కానీ, అనివార్య కారణాల వల్ల 'వ్యూహం' మూవీని మార్చి 2వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. అయితే, డిజాస్టర్ మూవీగా వ్యూహం2 ఇండస్ట్రీలో నిలిచింది. ఎన్నో నాట కీయ పరిణామాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'వ్యూహం' సినిమా అనుకున్న విధంగా టాక్ను తెచ్చుకోలేదు. ఫలితంగా ఈ మూవీని చూసేం దుకు ఆడియెన్స్ కరువు అయ్యారు. ఇలా నాలుగైదు రోజులు ప్రదర్శించినా ఈ చిత్రానికి కలెక్షన్లు మాత్రం దక్కలేదు. ఫలితంగా 25 కోట్ల రూపాయలతో తీసిన ఈ చిత్రం జీరో షేర్ మూవీగా మారి డిజాస్టర్ అయింది.



ఇక, ఏపీ ఫైబర్నెట్లో శపథం మూవీ విడుదలైంది. 'వ్యూహం' రిలీజ్ ఫార్ములా బెడిసి కొట్టడంతో రాంగోపాల్ వర్మ 'శపథం' చిత్రాన్ని కొనేందుకు డిస్ట్రిబ్యూటర్లు ఎవరూ ముందుకు రాలేదని తెలిపోయింది. దీంతో ఈ సినిమాను ఏపీ ఫైబర్నెట్లో వెబ్ సిరీస్గా రిలీజ్ చేశారు. దీనికి సంబంధించిన మొదటి పార్ట్ 'శపథం ఆరంభం'ను మార్చి 7వ తేదీనే విడుదలైంది. తాజాగా 'శపథం అంతం'ను అందుబాటులోకి తెచ్చారు.




## ఎవరికి షాక్


సినిమా ఇండస్ట్రీలో ఈ రెండు సినిమాలు రాంగోపాల్ వర్మకు షాక్ అని అంటున్నా.. ఒక విధంగా జగన్ కు, వైసీపీ శ్రేణులకు తట్టుకోలేని షాక్ ఇచ్చాయి. తనదైన చిత్రాలతో ప్రత్యర్థులకు చుక్కలు చూపించాలని ప్లాన్ చేసుకుంటూ సినిమాలు తీసిన రాంగోపాల్ వర్మ 'వ్యూహాలు' ఫలించలేదు. ఇటు శపథం కూడా తీరలేదు. దీంతో థియోటర్ల రూటు మార్చేసి ఏపీ ప్రభుత్వం సహకారంతో ఫైబర్నెట్లో రిలీజ్ చేయాల్సి వచ్చింది. ఇలా వర్మకు సినీ ఇండస్ట్రీలో కోలుకోలేని షాక్ తగిలినట్లైంది. దీనిపై తెలుగుదేశం, జనసేన పార్టీల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చెప్పుకోలేం

అయితే, సినిమాలు ఎలా ఉన్నా.. ఈ రెండు సినిమాల ప్రభావం మాత్రం వైసీపీ అధినేత, శ్రేణులపై పడింది. ఎందుకంటే ఇప్పటికే విడుదలైన యాత్ర2 ఎక్కడా ఫాయిదా చూపించలేదు. యాత్ర తొలి భాగం సూపర్ సక్సెస్ అయినప్పటికీ.. యాత్ర సీక్వెల్ మాత్రం బెడిసికొట్టింది. అయితే, ఏపీ రాజకీయాలు ప్రస్తుతం వేడెక్కుతున్నాయి. నేడో, రేపో నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాలు కలిసి వస్తాయని అధికార పార్టీ భావించింది. కానీ, యాత్ర 2 ఫెయిల్ కావడం, అదే కోవలో వ్యూహం, శపథం కూడా మిగలడంతో వైసీపీ శ్రేణులు సమర్ధించుకోలేకపోతున్నాయి.


## సినిమా ఫైట్

ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయ నేపథ్యంలో తీసిన కొన్ని సినిమాలు థియేటర్లలోకి వచ్చాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇమేజ్ పెంచేలా 'యాత్ర 2' వస్తే... ఆయనకు వ్యతిరేకంగా 'రాజధాని ఫైల్స్' సినిమా వచ్చింది. ఇదే వరుసలో రామ్ గోపాల్ వర్మ తీసిన 'వ్యూహం','శపథం' వచ్చాయి. ఇక, జ్యోతిక నటించిన తమిళ సినిమా




'రాక్షసి'ని తెలుగులో డబ్బింగ్ చేసి విడుదల చేసినప్పటికీ... మళ్లీ 'అమ్మ ఒడి' పేరుతో థియేటర్లలోకి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఎవరి పొలిటికల్ ఎజెండాలు వాళ్లవి. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెడితే... 'యాత్ర' ఫేమ్ మహి వి రాఘవ్ తీసినట్లుగా ఆయనే యాత్ర2 విఫలం కావడం, ఇటు వివాదస్పద దర్శకుడు ఆర్జీవీ కూడా విఫల ప్రయత్నం చేయడం కొంత ఇబ్బందికరంగానే మారింది.


నిజానికి, ప్రతినాయకుడు ఎంత బలవంతుడు అయితే కథానాయకుడి ధీరత్వం, వీరోచితం అంత పడుతుంది – సినిమా రాసే, తీసే దర్శక, రచయి తలు అనుసరించే సూత్రం ఇది. బలవంతుడిని ఢీ కొట్టినప్పుడు ఎదుటి వ్యక్తిలో బలం తెలుస్తుంది. రాజకీయ నేపథ్య సినిమాలు తీసే దర్శకులు ఇది విస్మరి స్తునట్లు కనబడుతోంది. 'వ ు న ం



త ల ప డ ు త ు న్న ది చంద్రబాబు నాయుడితో! తక్కువ అంచనా వేయకూడదు' అని 'యాత్ర 2'లో జీవా (వైఎస్ జగన్ మోహన్ రెడ్డి) పాత్రధారితో డైలాగ్ చెప్పించారు మహి వి రాఘవ్. కానీ తెరపై మాత్రం చూపించిన తీరు ఎక్కడా ఆకట్టుకోలేకపోయింది. వాస్తవానికి, వైఎస్ జగన్ ఇమేజ్ పెంచేలా 'యాత్ర 2' ఉందని చెప్పడంలో సందేహం అవసరం లేదు. కానీ, జగన్ను గొప్పగా చూపించే క్రమంలో క్రమ పద్ధతిలో చంద్రబాబు, తెలుగు దేశం పార్టీని విలన్ చేస్తూ వెళ్లారు. రైతు రుణమాఫీ అమలు సాధ్యం కాదని తెలిసి ఆయన హామీ ఇచ్చినట్లు చూపించారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన టైంలో చంద్రబాబు మనసులో ఏముందో ఆయనకు ఎరుక. అక్కడ కల్పిత సన్నివేశాన్ని జోడించారు. రుణమాఫీ చేయలేదు కనుక నిజమని నమ్మేలా ఓ సన్నివేశాన్ని రూపొందిం చారు. వైసీపీకి చెందిన 23 మంది ఎమ్మె ల్యేలు తెలుగు దేశం పార్టీలో జాయిన్ కావడం, ఆ తర్వాత అందులో ఒకరు మంత్రి పదవి చేపట్టడం నిజమే. చంద్రబాబు మంత్రి పదవి ఆఫర్ చేయడంతో వాళ్లు వెళ్లినట్లు చూపించారు.
కానీ, ఇదే కోణంలో వచ్చిన వ్యూహం ి

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి...



సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపణలు వచ్చాయి. అయితే, ముఖ్యమంత్రి పాత్రధారి స్వయంగా గొడ్డలితో తన పార్టీ ఎంపీని చంపినట్లు చూపించడం తటస్థ ఓటర్లు, ప్రేక్షకులకు ఎబ్బెట్టుగా అనిపించింది. 'రాజధాని ఫైల్స్' సినిమాలో గుడివాడ క్యాసినో అంటూ తీసిన పాటపై అమరావతి రైతుల్లో కొందరు ఆఫ్ ది రికార్డ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

## మెప్పించలేదు

ఇటు మహీ రాఘవన్ యాత్ర 2, టీడీపీ అనుబంధ దర్శకులు తీసిన రాజధాని ఫైల్స్, రామ్ గోపాల్ వర్మ 'వ్యూహం', 'శపథం' ప్రచార చిత్రాలపై బాహాటంగా విమర్శలు వచ్చాయి. ఇవన్నీ ఏపీలోని తటస్థ ఓటర్లు, కొన్ని వర్గాలను కన్ఫ్యూజ్ చేసే విధంగా ఉన్నాయి. సినిమా బదులు వర్మ స్పూఫ్ చేస్తున్నారని కామెంట్స్ చేశారు. నిజానికి, మహి వి రాఘవ్ తీసిన 'యాత్ర', 'యాత్ర 2' సినిమాలు వైఎస్ ఫ్యామిలీ ఫ్యాన్స్ చేత చప్పట్లు కొట్టించాయి. 'రాజధాని ఫైల్స్' రాజకీయ చర్చకు మాత్రమే ఆస్కారం కల్పించింది. థియేటర్లకు ఎక్కువ



సినిమాలో దర్శకుడు చంద్రబాబు విలనిజాన్ని చూపించినా.. అదే క్రమంలో శ్రవణ్ కళ్యాణ్ అంటూ పవన్ కళ్యాణ్ను కేవలం రాజకీయ జోకర్గా తెరకెక్కించారు. ఇది ఏపీలోని కొన్ని వర్గాలను తట్టుకోలేని పరిస్థితులను కల్పించింది.

మరోవైపు ఆర్జీవీ, మహీ రాఘవన్ సినిమాలతో జగన్ఇమేజ్ను పెంచే పనిలో ఉంటే.. అటు టీడీపీ బంధం దర్శకులు కూడా 'రాజధాని ఫైల్స్' నిర్మాణం చేశారు. ఈ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు ముందుగా స్టే విధించింది. సినిమా రిలీజ్ అయిన వెంటనే హుటాహుటిన ఏపీలో పోలీసులు థియేటర్లకు వెళ్లి షో మధ్యలో ఉండగా ఆపించారు. ప్రేక్షకుల్ని హాళ్ల నుంచి బయటకు పంపించారు. ముఖ్యమంత్రి పాత్ర ధారి గొడ్డలితో బాత్ రూమ్ లో నరికి చంపి, గుండెపోటుతో మృతి చెందినట్లు చెప్పమని ఆదేశించినట్లు ఉంది. వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ వివేకా గొడ్డలి పోటుకు ప్రాణాలు విడిచిన సంగతి ప్రజలు అందరికీ తెలుసు. ఆ కేసు కోర్టులో ఉంది. అందులో కుటుంబ

## చెప్పుకోలేం

అయితే, సినిమాలు ఎలా ఉన్నా.. ఈ రెండు సినిమాల ప్రభావం మాత్రం వైసీపీ అధినేత, శ్రేణులపై పడింది. ఎందుకంటే ఇప్పటికే విడుదలైన యాత్ర2 ఎక్కడా ఫాయిదా చూపించలేదు. యాత్ర తొలి భాగం సూపర్ సక్సెస్ అయినప్పటికీ.. యాత్ర సీక్వెల్ మాత్రం బెడిసికొట్టింది. అయితే, ఏపీ రాజకీయాలు ప్రస్తుతం వేడెక్కుతున్నాయి. నేడో, రేపో నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాలు కలిసి వస్తాయని అధికార పార్టీ భావించింది. కానీ, యాత్ర 2 ఫెయిల్ కావడం, అదే కోవలో వ్యూహం, శపథం కూడా మిగలడంతో వైసీపీ శ్రేణులు సమర్ధించుకోలేకపోతున్నాయి.

స్థాయిలో ప్రేక్షకుల్ని రప్పించలేదు. మహి వి రాఘవ్, రామ్ గోపాల్ వర్మ వెనుక వైసీపీ ఉందని స్పష్టంగా తేలింది. అయితే, సినిమా పరిశ్రమలో ఎంతో మంది అభిమానులు ఉన్న తెలుగు దేశం పార్టీ ఈ ఒక్క విషయంలో వెనుకబడిందని చెప్పుకోవాలి. ఇలాంటి క్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు సోదరుని కుమారుడు నారా రోహిత్ హీరోగా జర్నలిస్ట్ మూర్తి దర్శకత్వం వహిస్తున్న 'ప్రతినిధి 2' కోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. మహి తరహాలో పద్ధతిగా వైసీపీ అవినీతి పాలన, అరాచకాలను ఎండగట్టే విధంగా ఆ సినిమా ఉంటుందని తెలుగు దేశం పార్టీ శ్రేణులు, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కలిసి వస్తుందా..?

ఏపీ రాజకీయాల్లో సినిమాలను నమ్ముకున్నారు. ఇటు పవన్ కళ్యాణ్ పార్టీతో చంద్రబాబు పొత్తు కూడా పెట్టుకున్నారు. ఇటు వైసీపీ కూడా సినిమాలను రాజకీయ ప్రచారంలో వాడుకునేందుకు దర్శకులు మహీ రాఘవన్, ఆర్జీవీని వాడుకుంది. అయితే, గత ఎన్నికలకు ముందు 'యాత్ర', 'లక్ష్మీస్ ఎన్టీఆర్', ఎన్టీ ఆర్ కథానాయకుడు, 'ఎన్టీఆర్ మహానాయకుడు' సినిమాలు వచ్చాయి. అందులో 'యాత్ర' విజయం సాధించగా... మిగతా సినిమాలు ప్రేక్షకుల్ని ఆకట్టు కోలేదు. వాటితో ఆయా పార్టీలకు ప్రయోజనం కూడా లేదు.





# వెండితెర పై అభినయ శోభనీయం

ఆ కళ్ళు వెన్నెల వాకిళ్లు. కమ్మని కలల లోగిళ్లు. ఎలాంటి భావోద్వేగాన్ని అయినా చిటికెలో వ్యక్తీకరించే సుందర, సుమధుర కావ్యాలు. అందం, అభినయం, నాట్యం మేలి కలయిక శోభన. సినిమాల్లో నటించినా ఎక్కడా హుందాతనాన్ని కోల్పోలేదు. సంప్రదాయ చీరకట్టులో మెరిసినా, మోడ్రన్ డ్రెస్లో మాయ చేసినా తను తనలాగే ఉంది తప్ప ఎక్కడా అతి కనిపించనీయలేదు.

.



శోభన. 1970 మార్చి 21న కేరళ తిరువనంతపురంలో పుట్టిన ఈమె, దక్షిణాదిలోని అన్ని భాషాల్లోనూ నటించింది. 1980-1990 మధ్యలో మలయాళం, తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాలతో మెప్పించింది. మరో ప్రఖ్యాత నటి రేవతి దర్శకత్వం వహించిన ఇంగ్లీష్ చిత్రంలోనూ నటించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంది. 2002లో విడుదల యిన 'మిత్ర.. మై ఫ్రెండ్' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 49వ జాతీయ చిత్రోత్సవంలో ఉత్తమ ఇంగ్లీష్ చిత్రంగా పురస్కారాన్ని పొందింది. ఉత్తమ నటిగా శోభన, ఉత్తమ ఎడిటర్గా బీనాపాల్ అవార్డులను అందుకున్నారు. రెండేళ్ళ ప్రాయంలో రాజేశ్ ఖన్నా అమర్ ప్రేమ్‌లో ఓ సీన్‌లో అలా కొన్ని క్షణాలు మాత్రమే తెరపై కనిపించారు శోభన. ఆ తరువాత పన్నెండేళ్ళ వయసులో మహానటి భానుమతీ రామ కృష్ణ దర్శకత్వంలో అందరూ పిల్లలతో రూపొందిన భక్త ధ్రువ మార్కండేయ తెలుగు సినిమాలోనే తొలిసారి శోభన నటించారు. ఆ తరువాత పలు భాషల్లో నటించినా, నాగార్జున హీరోగా రూపొందిన తొలి చిత్రం విక్రమ్‌తోనే శోభన కూడా నాయికగా తెలుగువారి ముందు నిలిచారు. అంతకు ముందు కొన్ని అనువాద చిత్రాల ద్వారా శోభన తెలుగువారికి పరిచయమైనా, విక్రమ్ శోభన హీరోయిన్ గా నటించిన తొలి తెలుగు చిత్రంగా నిలచింది. శోభన పలు తెలుగు చిత్రాలలో తనదైన అభినయంతో ఆకట్టుకున్నారు.

చిరంజీవి మొట్టమొదటి సొంత సినిమా రుద్రవీణలో శోభన నాయికగా నటించారు. ఆ సినిమా అవార్డులు దక్కించుకుంది. ఇక రౌడీ అల్లుడులోనూ చిరంజీవితో శోభన జోడీకట్టారు. బాలకృష్ణ సరసన శోభన నటించిన మువ్వగోపాలుడు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు మ్యూజికల్ హిట్స్ గా నిలిచాయి. నిప్పురవ్వ చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ లో బాలయ్యతో చిందేసి కనువిందు చేశారు శోభన. నాగార్జున సరసన నేటి సిద్ధార్థ, రక్షణ చిత్రాల లోనూ హీరోయిన్‌గా నటించారు శోభన. వెంకటేశ్ జోడీగా అజేయుడు, త్రిమూర్తులులో అభినయించారు. మోహన్ బాబు సరసన శోభన నటించిన అల్లుడుగారు, రౌడీగారి పెళ్ళాం జనాన్ని మురిపించాయి. వీరితోనే కాకుండా హీరో కృష్ణ, రాజేంద్రప్రసాద్, భానుచందర్, కార్తీక్ వంటి వారితోనూ శోభన నటించిన తెలుగు సినిమాలు జనాన్ని ఆకట్టుకున్నాయి. ఇప్పటికీ తన దరికి చేరిన పాత్రలు నచ్చితే నటించడానికి శోభన వెనుకాడడం లేదు. ఆ మధ్య మోహన్ బాబు గేమ్ సినిమాలో నటించారు శోభన.

సినిమాల్లో తన హవా తగ్గు ముఖం పట్టే సమయంలోనే శోభన ఓ నిర్ణయం తీసుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన నాట్యకళకు ఇక తన జీవితాన్ని అంకితం చేయాలని నిశ్చయించారు. అప్పటి నుంచీ నాట్యకళారాధనలో సాగిపోతున్నా రామె. దేశవిదేశాల్లో తన భరతనాట్య ప్రదర్శనలతో జనాన్ని మురిపించారు కళారంగానికి శోభన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2014లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. రెండు జాతీయ పురస్కారాలతో పటు కేరళ రాష్ట్ర ఫిల్మ్ అవార్డును అందుకుంది. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించిన శోభన ప్రతిభకు గుర్తింపుగా అనేక సాంస్కృతిక సంస్థలు ఎన్నో అవార్డులు, రివార్డులు, పురస్కారాలు, సత్కారాలతో గౌరవించాయి. కేవలం సినిమా, నాట్యంతోనే కాకుండా పలు టీవీ షోలలో న్యాయమూర్తిగా వ్యవహరించింది. చెన్నైలో కళార్పణ డాన్స్ స్కూల్ నిర్వహిస్తూ అభిరుచిగల విద్యార్థులకు నాట్యంలో శిక్షణ ఇస్తోంది శోభన. చెన్నై చిదంబరం అకాడమీలో చిత్ర విశ్వేశ్వరన్ దగ్గర శోభన శాస్త్రీయ నృత్యాన్ని నేర్చుకుంది. కళకు కులమత ప్రాంతీయ భేదాలు లేవని ఈమె తరచూ చెబుతూ ఉంటుంది. కళ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు మనోభావాల్ని ఎంచక్కా తెలియపరచవచ్చని అంటుంది. 2006లో శోభనకు పద్మశ్రీ పురస్కారం లభించింది. యాభై రెండేళ్ళు నిండినా ఇప్పటికీ ప్రతి రోజూ భరతనాట్య సాధన చేస్తూనే ఉన్న శోభన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆశిద్దాం.


> ఆమె అలవోకగా నిలిచిందా? అజంతా అత్యద్భుత శిల్ప సౌందర్యం కళ్లెదురుగా కనిపించినంత ఆనంద పరవశులవుతారు ఆమె అభిమానులు. అడుగు కదిపిందా? ముగ్ధమోహనత్వంతో ఆ అష్టపదులు నర్తించినట్లే ఇటు సినిమాలకు గ్లామర్ అద్దింది. క్లిష్టమైన సన్నివేశాల్లో అభినయాన్ని జోడించింది. నాట్య కళాకారిణిగా శోభ తెచ్చింది. సినిమా అంటే అంతులేని అభిమానం. ఇష్టపడి నేర్చుకున్న శాస్త్రీయ నృత్యమంటే ప్రాణం...ప్రణవం...సర్వం.







– శ్రీధర్ వాడవల్లి , హైదరాబాద్








సూర్య చిత్ర
శుక్రవారం 15 మార్చి 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు






## ఓటీటీ ప్రియులకు పండగే.. హనుమాన్‌తో పాటు అద్భుతమైన హర్రర్ చిత్రాల

న్యూ వీక్ వస్తుందంటే చాలు సినీ ప్రియుల కళ్లన్నీ ఓటీటీలో వచ్చే సినిమాలపైనే ఉంటాయి. కొత్త వారంలో వచ్చే కొత్త కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు వస్తుండడంతో ఏవేవి వస్తాయి.. ఏయే సినిమాలు, వెబ్ సిరీస్ లు చూడాలని ముందునుంచి ప్లాన్ చేసుకుంటారు. ముఖ్యంగా ఈ వారం సూపర్ హీరో హనుమాన్ తో పాటు అనేక హర్రర్ చిత్రాలు ఓటీటీ వేదికగా రాబోతున్నాయి. ఏయే వెబ్ సిరీస్ లో స్ట్రీమింగ్ కాబోతున్నాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం. అలాగే ఈ వారం థియేటర్లలో కూడా కొన్ని ఆసక్తికరమైన సినిమాలు విడుదల కాబోతున్నాయి . ఆవివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

విశ్వక్ సేన్ షాకింగ్ రెమ్యునరేషన్ – గామిలో అఘోరగా కనిపించేందుకు ఎంత వసూలు చేశాడంటే?

ముఖ్యంగా ఈ వారం అంటే మార్చి 8వ తేదీ రోజు గోపీచంద్ హీరోగా చేసిన భీమా సినిమా రాబోతుంది. ఫాంటసీ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాపై భారీగానే అంచనాలు నమోదు అయ్యాయి. అలాగే విశ్వక్ సేన్ అఘోరాగా కనిపించబోతున్నా గామి సినిమా కూడా 8వ తేదీన రిలీజ్ కాబోతుంది. అలాగే మలయాళ బ్లాక్ బస్టర్ హిట్ ఫిల్మ్ ప్రేమలు కూడా తెలుగు మార్చి 8వ తేదీన విడుదల కాబోతుంది. మరోవైపు నిహార్, నాగార్జున, రగ్ధా ఇష్తాకర్ లు ప్రధాన పాత్రలో రాబోతున్న రికార్డు బ్రేక్ సినిమా కూడా శుక్రవారమే విడుదల కానుంది.

అంబానీ పెళ్లి వేడుకలో నాటు నాటు దుమారం.. ముగ్గురు ఖాన్లతో మెగా హీరో స్టెప్పులు అలాగే నవ్వించే బాయ్స్ కూడా 8వ తేదీన వస్తుండగా.. నాయుడు గారి అబ్బాయి ప్రేమలో రాజుగారి అమ్మాయి మార్చి 9వ తేదీన సందడి చేయనుంది. ఇవి మాత్రమే కాకుండా శైతాన్ అనే హిందీ సినిమా కూడా శుక్రవారం రోజే థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కాబోతుంది. అజయ్ దేవగణ్, ఆర్ మాధవన్, జ్యోతిక ప్రధాన పాత్రల్లో వస్తోందీ చిత్రం. భారీగానే అంచనాలు నమోదు అయిన ఈ చిత్రాలు థియే టర్లలో ఏ మేర సందడి చేయనున్నాయో చూడాలి.

స్టార్ ప్రొడ్యూసర్తో జబర్దస్త్ రోహిణి ప్రేమాయణం.. స్టేజీ మీదకు తీసుకొచ్చి రివీల్ చేసిన నటి!

**నెట్ ఫ్లిక్స్ వేధికగా..:**

అన్వేషిప్పిన్ కండెతుమ్ (తెలుగులో కూడా) – మార్చి 8
ది జెంటిల్ మ్యాన్ (హాలీవుడ్) – మార్చి 7
డ్యాన్ సెల్ (హాలీవుడ్) – మార్చి 8
ది బ్యాక్ అప్ ప్లాన్ (హాలీవుడ్) – మార్చి 8
హాట్ వీల్ లెట్స్ రేస్ (హాలీవుడ్) – మార్చి 4
హన్నాగాడ్స్ బీస్ జెండర్ అజెండా – మార్చి 5
ఫుల్ స్వింగ్ (డాక్యుమెంటరీ సీజన్ 2) – మార్చి 6
ప్రోగ్రామ్: కాన్స్, కల్ట్స్ అండ్ కిడ్నాపింగ్ – మార్చి 6
సూపర్ సెక్స్ – మార్చి 6
పోకెమాన్ హారిజన్స్ (వెబ్ సిరీస్) – మార్చి 7
ది సిగ్నల్ – మార్చి 7
బ్లోన్ అవే సీజన్ 4 (వెబ్ సిరీస్) – మార్చి 7
ది క్వీన్ ఆఫ్ టియర్స్ (కొరియన్ సిరీస్) – మార్చి 9



# గుణసుందరి




శ్రీగౌరి మాహత్యం మహీ పిక్చర్స్ వారి అద్భుత చిత్రం. 1956 లో తీసిన ఈ చిత్రానికి డి.యోగానంద్ దర్శకుడు. ఓగిరాల రామచంద్రరావు, టి.వి.రాజు సంగీతం అందించగా మల్లాది రామకృాఎష్ణ శాస్త్రి పాటలను రాసారు. చిత్ర నిర్మాత ఎస్.శేషాచలం

నటీనటులు

★ నందమూరి తారక రామారావు
★ శ్రీరంజని (జూనియర్)
★ కాంతారావు
★ సి.ఎస్.ఆర్. ఆంజనేయులు
★ రేలంగి వెంకట్రామయ్య
★ సూర్యకాంతం
★ వల్లూరి బాలకృాఎష్ణ

చిత్ర కథ

ఒకానొక రాజ్య మహారాజుకు ఇద్దరు భార్యలు, పెద్ద భార్య కుమార్తె గౌరి(శ్రీరంజని). ఆమె తన తల్లితో కలసి రోజూ పార్వతిదేవిని పూజిస్తూ ఉంటుంది. చిన్న రాణి వీరిపై కక్ష పెంచుకొని పెద్దరాణికి లడ్డూలలో విషం పెట్టి చంపుతుంది. తరువాత గౌరికి యుక్తవయసు వచ్చు వరకూ ఆగి ఆమెకు పిచ్చివాడినో వెర్రివాడినో వెతికి తెమ్మని తంటాలు(రేలంగి)కు పురమాయిస్తుంది. అతడికి వీరుడైన బాలకుమారుడు కనిపిస్తాడు. అతడికి గౌరి చిత్రం చూపి కథ చెప్పగా అతడిని వెర్రివాడిగా

నటించి గౌరిని వివాహమాడుతానని చెప్తాడు. అలా వారి రాజ్యం చేరి నాటకమాడి చిన్నరాణి ద్వారా వివాహం పూర్తి చేయిస్తారు.

కైలాసాన పార్వతి తన భక్తురాలి వివాహం చూసి ఆమెను ఆశీర్వదించు సమయాన ఈశ్వరుడు ఆమెను వారించి బాల వీరుని గురించిన నిజం తెలియచేస్తాడు

మాహారాజు సత్యవృాఎతుడు పుత్ర సంతానానికికై పరమేశ్వరునికై తపస్సు చేస్తాడు. కాని ఎప్పటికీ ప్రత్యక్షమవని శివునిపై కోపం వచ్చి ఎదుట కల శివలింగాన్ని ప్రక్కన కల కుండతో కొడతాడు. దానిపై పరమేశ్వరుడు నీకు పుత్రుని ప్రసాదిస్తాను కాని అతడు కుండ ఎన్ని ముక్కలైనదో అన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతుకుతాడని చెప్తాడు.

దీనిపై పార్వతి నా భక్తురాలికి పతి వియోగం కలుగనీయను అని చెప్తుంది. శివుడు తన కర్తవ్యం తాను నెరవేర్చాలని పట్టుబడతాడు. వీరి ఇరువురి ప్రతిజ్నల మద్య గౌరి, బాలవీరుల కథ ఏమయిందనేది ముగింపు



పాటలు

★ అ గ ౕ ౦ ౕ ౣ స ర ౣ వ ౦ గ ళా కళాకదంబమంజరి (శ్లోకం) ఘంటసాల రచన: జగద్గురు ఆదిశంకరాచార్య

★ అమ్మలేకపోతే అన్నానికే బాధ అయ్యలేకపోతే అప్పుబాధ (పద్యం) ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి







★ అమ్మా ఏమమ్మా అమృాఎతములో హాలాహలము చిలికినదెవరమ్మా పి.లీల

★ అమ్మా నీవు కన్నవారింట అల్లారుముద్దుగ వెలగే తీరు పి.లీల

★ ఆకుమారి అమయక అమల హృాఎదయ చలిపిడుగువంటి (పద్యం) ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ టాటోకు టక టోంకు టక్కులాడ .. చిక్కుల గుర్రం ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ తారా రేరాజు సరాగమాడ సంబరపడేను అంబరసీమ పి.లీల

★ దీవించు మా తల్లి శివుని అర్ధాంగి మహిమలు గల తల్లి పి.లీల బృాఎందం

★ నాగేంద్ర హరాయ త్రిలోచనాయ (శ్లోకం) ఘంటసాల రచన: జగద్గురు ఆదిశంకరాచార్య

★ నేనే ఒకటి రెండు సార్లువివోహోత్సాహము (పద్యం) సి. ఎస్. ఆర్. ఆంజనేయులు

★ నీవక్కడ నేనిక్కడ ఈ చిక్కుతీరేదెక్కడో ఒక్కరుంటే ఓరుగాలి ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ నిను ఎడబాయరా జత విడిపోనురా ఇక నావాడవే రారా రాజ పి.సుశీల

★ నీవున్ నేనున్ మామఅల్లుడగటల్ నిక్కంబే (పద్యం) సి. ఎస్. ఆర్. ఆంజనేయులు

★ బలే బలే గారడి బల్ పసందు గారడి చెల్లుకు చెల్లు గారడి ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ మహిం మూలాధారే కమసి మణిపురే (శ్లోకం) ఘంటసాల ★

★ రావయ్యోవ్ ఏమయ్యోవ్ రావయో ఓ పెళ్ళికొడుకా రవ్వంటి ఓ ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ వల్లోన చిక్కిందిరా పిట్టా వదలిపెడ్తే మనది కాదురా పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి బృాఎందం

★ శివమనోహరి సేవలుగొనవే దేవీ దీవనలీవే పి. లీల, ఘంటసాల రచన: మల్లాది రామకృాఎష్ణశాస్త్రి

★ సజ్జన చిత్తానందకరీ సంస్కృాఎత పాపవౌ (శ్లోకం) ఘంటసాల రచన: జగద్గురు ఆదిశంకరాచార్య

★ హృాఎదిమరుతమాకాశముపరి మనోపిభూమధ్యే (శ్లోకం) ఘంటసాల

# అందాల మాంత్రిక భవ్యత్రిక

భవ్య త్రిక. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. ఇంతకీ తను ఎవరో తెలుసా.. ఇటీవల సంక్రాంతి పండక్కి తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'జో' సినిమా హీరోయిన్. ఈ మూవీలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించింది. భవ్య త్రిక.. 1997లో తమిళనాడులోని చెన్నైలో జన్మించింది. మోగప్పైర్లోని డావ్ సీనియర్ సెకండరీ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. చెన్నైలోని వైష్ణవ్ కాలేజ్ ఫర్ ఉమెన్లో కళాశాల డిగ్రీని పూర్తి చేసింది. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలో అడుగుపెట్టింది. తొలిసారిగా 2022లో తమిళ చిత్రం కదిర్‌తో వెం డితెరకుపరిచయమైం ది. అదే ఏడాది కన్న డ చిత్రం డాలీతోశాం డిల్వుడ్లోనూ ఎం ట్రీ ఇచ్చిం ది జో సినిమాతో ఈ బ్యూటీ క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. దీంతో ఇప్పుడు భవ్యకు తమిళంలో మరిన్ని అవకాశాలు వస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ భామ మూడేళ్ల వయసు నుం చే యాడ్స్ లో నటిం చడం మొదలుపెట్టిం ది. తం డ్రి ప్రోత్సాహం తో చదువుతూనే పలుయాడ్స్ లో నటిస్తూ వచ్చిం ది మోడలింగ్, సినిమాలు.. రెం డిం ట్లో అవకాశాలు పొం దడం చాలా సం తోషం గా ఉం దం టున్న ఈ భామ ప్రస్తుతం ఇది మన్న ల్ కాదల్,జిన్న్ చిత్రాలతో బిజీగా ఉం ది. హీరోల్లో రజినీకాంత్, హీరోయిన్లలో సమం తకు ఈమె వీరాభిమాని. అలియా భట్, కరీనా కపూర్, రణ్వీర్ సిం గ్తో కలిసి నటిం చాలని ఉం దం టూ తన కోరికను బయటపెట్టిం ది.



# హీరోల్ని మించి డిమాండ్ చేస్తున్నారా?

హీరోల్ని మించి డిమాండ్ చేస్తున్నారా? స్టార్ హీరోల పారితోషికాల గురించి చెప్పాల్సిన పనిలేదు. వరుసగా రెండు సినిమాలు హిట్ అయితే పారితోషికం పెరిగిపోతుంది. హీరోల్ని మించి డిమాండ్ చేస్తున్నారా? స్టార్ హీరోల పారితోషికాల గురించి చెప్పాల్సిన పనిలేదు. వరుసగా రెండు సినిమాలు హిట్ అయితే పారితోషికం పెరిగిపోతుంది. అందులోనూ ఇప్పుడు హీరోలంతా పాన్ ఇండియా మార్కెట్ లో సక్సెస్ అయితే పారి తోషికం ఏ రేంజ్ లో ఉంటుందో కనిపిస్తూనే ఉంది. 100 కోట్లు..200 కోట్లు అంటున్నారు. అదిగాక వచ్చిన లాభాల్లో షేరింగ్ డిమాండ్ చేసే సన్నివేశం కనిపిస్తుంది. కొంత మంది హీరోలు ముందుగా ఎలాంటి ఛార్జ్ వేయకుండా నేరుగా లాభంలో వాటా తీసుకుంటున్నారు. మరి వాళ్లని డైరెక్టర్ చేస్తోన్న దర్శకుల పరిస్థితి ఏంటి? వాళ్లు ఏ రేంజ్ లో డిమాండ్ చేస్తున్నారు? అంటే హీరోల్ని మంచి....వాళ్ల తో సరిసమాన పారితోషికాలు తీసుకుంటున్నారనే విషయం లీకైంది.

ప్రముఖంగా సౌత్ నుంచి ఈ ముగ్గురు దర్శకులు పేర్లు చర్చకొస్తున్నాయి. కోలీవుడ్ నుంచి అట్లీ... టాలీవుడ్ నుంచి రాజమౌళి... సుకుమార్... సందీప్ రెడ్డి వంగలు పారితోషికంలో హీరోల్నే మించిపోతున్నారనే అంశం చర్చకొస్తుంది. ఇందులో ముందున్నది ఎవరు అంటే దర్శక ధీరుడు రాజమౌళి అంటున్నారు. పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ లోనే జక్కన్న అంటే ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అతని బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ లోకి వెళ్లిపోతుంది. అతడి సినిమాలో హీరో ఎవరు? అన్నది తర్వాత సంగతి...అది రాజమౌళి సినిమానా? కాదా? అన్నది ముందుగా మార్కెట్ లో డిస్కషన్ కి వస్తుంది. బాహుబలి...ఆర్ ఆర్ ఆర్ తర్వాత రాజమౌళి ఆ రేంజ్ లో ఫేమస్ అయ్యారు. ఇప్పట్లో అయ్యే పనిలా లేదు ఓ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి కర్త...కర్మ..క్రియ అన్నీ రాజమౌళినే. ప్రచారం బాధ్యతలు కూడా ఆయనే తీసుకుంటారు. నిర్మాత కేవలం పెట్టుబడి దారుడు మాత్రమే. మిగతా వ్యవహారం మొత్తం నడిపిచేది రాజమౌళినే కావడంతో ఆయన ప్రతీ సినిమాకి లాభాల్లో సగం వాటా తీసుకుంటారని తెలు స్తోంది. ఇదే వేలో యువ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కనిపిస్తున్నాడు. ఇతర భాగస్వామి బ్యానర్లతో కలిసి సందీప్ ప్రాజెక్ట్ ని పట్టాలెక్కిస్తాడు. అవసరం మేర తన బ్యానర్ తరువున కొంత పెట్టుబడి పెడతాడు. 'అర్జున్ రెడ్డి' తానొక్కడే నిర్మించిన 'యానిమల్' మాత్రం బాలీవుడ్ నిర్మాతతో కలిసి నిర్మించాడు. ఈసినిమాకు గాను భారీగానే లాభాలు పొందాడు. హీరో పారితోషికాన్ని మించి షేర్ అందుకున్నాడు. ఇప్పుడు ఇదే వేలో సుకుమార్ కూడా కనిపిస్తున్నారు. 'పుష్ప' మొదటి భాగం నిర్మాణ బాధ్యతలు మైత్రీకి అప్పగించగా లాభాలన్నీ సంస్థకే వెళ్లాయి. దీంతో 'పుష్ప-2' కోసం సుకుమార్ నిర్మాణంలో భాగస్వామిగానూ మారారు. ముందుగా ఎ లాంటి పారితోషికం తీసుకోకుండా తన నిర్మాణ సంస్థనే పెట్టుబడిగా పెట్టాడు. రిలీజ్ అనంతరం హిట్ అయితే అందులో నేరుగా వాటా తీసుకుంటాడు. అలాగే ఇప్పటివరకూ అట్లీ కూడా పారితోషికం తీసుకునే సినిమాలు చేసాడు. కానీ పాన్ ఇండియా సక్సస్ 'పఠాన్' విజయం అనంతరం ఆయన రూట్ మారుస్తున్నాడు. ఇకపై పారితోషికం కాకుండా సినిమాలో వాటా తీసుకునేలా నిర్మాణ సంస్థతో ఒప్పందాలు చేసుకుంటున్నాడుట.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# చాలా కప్పలను ముద్దాడ్సి వచ్చింది

చాలా కప్పలను ముద్దాడాల్సి వచ్చింది: తాప్సీ నా రాకుమారుడిని కనుగోనే ముందు చాలా కప్పలను ముద్దాడాల్సొచ్చింది..! అని కొంత ఆవేదనగా వ్యాఖ్యానించారు తాప్సీ పన్ను. చాలా కప్పలను ముద్దాడాల్సి వచ్చింది: తాప్సీ నా రాకుమారుడిని కనుగోనే ముందు చాలా కప్పలను ముద్దాడాల్సొచ్చింది..! అని కొంత ఆవేదనగా వ్యాఖ్యానించారు తాప్సీ పన్ను. ప్రస్తుత చెలికాడు మాథియాస్ బోను తాను కలవక ముందు తన పరిశ్రమ స్నేహితులు, వారితో ముద్దుల గురించి ప్రస్తావిస్తూ తాప్సీ ఫైవిధంగా సెటైర్ వేసింది. కొన్నేళ్లుగా క్రీడాకారుడు కం కోచ్ మాథియాస్ బోతో తాప్సీ ప్రేమాయణం సాగిస్తోంది. ఈ జంట వివాహం గురించి పుకార్లు చాలా వినిపిస్తున్నాయి. కానీ పెళ్లి గురించి అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. ఈ ఏడాది మార్చిలోనే ఈ జంట పెళ్లి జరుగుతుందని కూడా ప్రచారం సాగుతోంది. కానీ ఏదీ జరగలేదు. జూమ్తో ఒక ఇంటర్వ్యూలో తాప్సీ పన్ను తన పెళ్లి గురించి, రిలేషన్ షిప్ డైనమిక్స్ గురించి క్లారిటీనిచ్చింది. తాప్సీ మాట్లాడుతూ నేను యువరాజును కనుగొనే ముందు చాలా కప్పలను ముద్దాడాల్సి వచ్చింది. కానీ నేను పరిపక్వత చెంది నా కెరీర్ను పరిశీలిస్తున్నప్పుడు, నాకు కావలసింది అబ్బాయి కాదు.. మనిషి అని స్పష్టమైంది. పరిపక్వత లేని అబ్బాయికి, పరిపూర్ణుడైన మనిషికి చాలా తేడా ఉంది. పరిణతి చెందిన వ్యక్తి మాత్రమే సంబంధంలో నేను కోరుకున్న భద్రత స్థిరత్వాన్ని అందించగలడని నేను నిశ్చయించుకున్నాను. భావోద్వేగ పెట్టుబడి విషయంలో రాజీ పడేందుకు నేను నిరాకరిస్తాను. ప్రత్యేకించి నా వ్యక్తిగత వృాఎత్తిగత జీవితంలో దాని సుదూర ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటాను. అబ్బాయితో కాకుండా మగవాడితో ఉండాలనే నా నిర్ణయంలో నేను దృాఎఢంగా ఉన్నాను అని ఘాటుగా వ్యాఖ్యానించింది తాప్సీ. పెళ్లి పుకార్లను ఉద్దేశించి తాప్సీ మాట్లాడుతూ, వ్యక్తిగత గోప్యతను విస్మరించి ఒకరి వ్యక్తిగత జీవితంలోకి చొరబడే వ్యక్తుల కనికరంలేని ఒత్తిడి నాపై ఉంది. ఒకవేళ నేను ప్రకటన చేయాలని నిర్ణయించుకుంటే.. అది నా నిబంధనల ప్రకారం ఉంటుంది. ఒత్తిడికి గురైనప్పుడు కాకుండా సమయం సరైనది అనిపించినప్పుడు నా జీవితంలోని మైలురాళ్లను ఇతరులకు షేర్ చేసుకోవాలని నేను నమ్ముతున్నాను అని వ్యాఖ్యానించింది. తాప్సీ ఘాటైన వ్యాఖ్యలపై ఇప్పుడు టాలీవుడ్ కోలీవుడ్ సహా హిందీ సినీపరిశ్రమలో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇంతకీ తన రాకుమారుడిని కనుగొనక ముందు తాప్సీ ఎన్ని కప్పలను ముద్దు పెట్టుకుంది? ఈ కప్పల జాబితాలో ఎవరెవరు ఉన్నారు? అంటూ నెటిజనుల్లో ఆరాలు మొదలయ్యాయి. తన మాజీ బోయ్ ఫ్రెండ్స్ (పరిశ్రమ స్నేహితుల)నే తాప్సీ కప్పలతో పోల్చారా? అంటూ డిబేట్ నడుస్తోంది.



# మహేష్ ఇంట్లో అదే పని మీదున్నాడే

మహేష్ ఇంట్లో అదే పని మీద ఉన్నాడే! మరి మహేష్ ఇంట్లో ఖాళీగా ఉండి ఏం చేస్తున్నట్లు? అంటే ఉన్న సమయాన్ని సినిమాలకే కేటాయించి నట్లు తెలుస్తోంది సూపర్ స్టార్ మహేష్ ఇప్పుడు హైదరాబాద్ లోనే ఉన్న సంగతి తెలిసిందే. జర్మనీలో రాజమౌళి సినిమాకి అవసరమైన ట్రైనింగ్ ముగించుకుని వచ్చిన తర్వాత ఇంట్లో ఖాళీగానే ఉంటున్నాడు. ఫ్యామిలీతో ఎలాంటి వె కేషన్లు కూడా ప్లాన్ చేసినట్లు కనిపించడం లేదు. కొత్త సినిమా కథలు వినడం..కమిట్ మెంట్ల గోల ఏదీ లేదు. ఎందుకంటే మూడేళ్లు రాజమౌళి సినిమాతోనే సరిపోతుంది కాబట్టి ఆ గోలగోడవ లేదు. మరి మహేష్ ఇంట్లో ఖాళీ గా ఉండి ఏం చేస్తున్నట్లు? అంటే ఉన్న సమయాన్ని సినిమాలకే కేటాయించి నట్లు తెలుస్తోంది. ఎంచక్కా ఓటీటీలో హిట్ సినిమాలన్నింటిని చూస్తేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే హిందీ సినిమా ...అలియాభట్ నిర్మించిన చిత్రం పోచర్ చూసి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. మహేష్ ట్వీట్ ఆ సినిమాకి కోట్ల రూపాయల పబ్లిసిటీని తెచ్చి పెట్టింది. ఇటీవలే మలయాళం సినిమా ప్రేమలు కూడా అదే టైటిల్ తో తెలుగులో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. క్ ఝలక్ తాజాగా ఆ సినిమా కూడా చూసి సూపర్ అని పొగిడేసారు. అందరూ చూడాల్సిన సినిమా అంటూ 'ప్రేమలు' ని ఆకాశానికి ఎత్తేసారు. ఇలా ఇంట్లో కూర్చుని సినిమాలు చూసేంత సమయం మహేష్ కి ఇంతవరకూ ఎప్పుడూ దొరకలేదు. ఖాళీ సమయం ఉంటే వెకేషన్ కి వెళ్లిపోవడం..లేదంటే షూటింగ్ లో ఉండటం తప్ప రోజుల తరబడి ఇంట్లో ఖాళీగా ఉండరు. కానీ ఇప్పుడు రాజవౌళి సినిమా ఉండటంతో ఆయనకు అందుబాటులో ఉండాల్సిన సమయం ఇది. అందుకే హైదరాబాద్ లోనే ఉన్నారు. త్వరలోనే సినిమాకి సంబంధించిన వర్క్ షాప్స్ ప్రారంభం అవుతాయి. వర్క్ షాప్ బిజీలో పడితే మళ్లీ సమయం ఉండదు. అక్కడ నుంచి రాజమౌళి పరుగులు పెట్టిస్తారు. ఆయనతో షూట్ అంటే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. షూటింగ్ మొదలైన దగ్గర నుంచి ముగించే వరకూ ఆయన్ని అంటి పెట్టుకునే ఉండాలి. డే అండ్ నైట్ షూట్ ఉంటుంది. కాబట్టి మహేష్ ఎంజాయ్ చేయాల్సింది ఈ గ్యాప్ లోనే.



# పుష్ప2 బ్లాస్టింగ్

అల్లు అర్జున్ బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2 సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సుకుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ 300 కోట్లకు పైగా భారీ బడ్జెట్లో నిర్మిస్తోంది. ఇక ఈ సినిమాను ఆగస్టు 15వ తేదీన విడుదల చేయాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం షూటింగ్ పనులు అయితే గ్యాప్ లేకుండా కొనసాగుతూ ఉన్నాయి.

ఆలస్యం జరిగితే మాత్రం వాయిదా పడే అవకాశం ఉందని కూడా ఆ మధ్య చాలా రకాల గాసిప్స్ అయితే వచ్చాయి. కానీ నిర్మాణ సంస్థ మాత్రం ఆ వార్తలపై కౌంటర్ ఇచ్చే విధంగా అప్పుడప్పుడు పోస్టర్స్ కూడా విడుదల చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అని అనుకుంటూ ఉన్నారు.

ఇక ఈ సినిమాకు సంబంధించిన అనేక రకాల విషయాలు కూడా సోషల్ మీడియాలో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తూ ఉన్నాయి. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ మాత్రం ఊహించిన స్థాయిలో ఉంటాయి అని అర్థమవుతుంది. అంతేకాకుండా క్యారెక్టర్స్ మొదటి పార్ట్ లో కంటే కూడా రెండవ పార్ట్ లో మరింత పవర్ఫుల్ గా కనిపిస్తాయని తెలుస్తోంది. ఇక స్పెషల్ ఐటెం సాంగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశం ఉందట.

ఈసారి కూడా సమంతను మరోసారి స్పెషల్ సాంగ్ కోసం సంప్రదించినట్లుగా తెలుస్తోంది.

ఇప్పటికే దేవి స్పెషల్ సాంగ్ కు సరైన ట్యూన్ సిద్ధం చేసి ఉంచినట్లు సమాచారం. సెకండ్ హాఫ్ లో సామ్ స్పెషల్ సాంగ్ హైలెట్ కానుందట. ఇక బాలీవుడ్ ప్రముఖ స్టార్ సంజయ్ దత్ కూడా ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేయబోతున్నట్లు సమాచారం. ఇందులో సంజయ్ దత్ ఇంటర్నేషనల్ డాన్ గా కనిపిస్తాడని తెలుస్తోంది.

ఇక అదే క్యారెక్టర్ మూడో పార్ట్ కు కొనసాగింపుగా లీడ్ తీసుకుంటుంది అని సమాచారం. అలాగే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వి కపూర్ కూడా ఒక స్పెషల్ క్యారెక్టర్ తో సర్ ప్రైజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈసారి యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు హై వోల్టేజ్ డ్రామా అలాగే పవర్ఫుల్ క్యారెక్టర్స్ తో పుష్ప 2 బాక్స్ ఆఫీస్ వద్ద రికార్డులను బ్లాస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు అనిపిస్తుంది.

ఏ విషయంలోను తగ్గకుండా నిర్మాతలు గట్టిగానే ఖర్చు చేస్తున్నారు. ఇక సుకుమార్ ప్రతి సన్నివేశాన్ని హైలైట్ చేసే విధంగా కష్టపడుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మొదటి సాంగ్ ను త్వరలోనే విడుదల చేయాలని ఆలోచనతో ఉన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 8వ తేదీన అల్లు అర్జున్ పుట్టినరోజు కావడంతో ఆరోజు పుష్ప 2కి సంబంధించిన ఒక అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.



# ఇంటికి రౌడీలొచ్చి బెదిరించారు

యువ నటుడు అదిత్ అరుణ్ సుపరిచితుడే. ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎంట్రీ ఇచ్చి నిరూపిచుకునే పనిలో ఉన్నాడు. ఇప్పటికే హీరోగా..నటుడిగా కొన్ని సినిమాలు చేసాడు. 'కథ'..'వీకెండ్ లవ్'.. 'తుంగభద్ర'.. 'తాగితే తందానా'..' కథ కంచికి మనం ఇంటికి'..'కొండా' లాంటి చిత్రాల్లో నటించాడు. ఇంకా కొన్ని భారీ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషించాడు. అయితే హీరోగా మాత్రం ఇంకా నిలదొక్కు కునే పనిలోనే ఉన్నాడు. తాజాగా అరుణ్ తనని ఇంటికొచ్చి రౌడీలు బెదిరించారని తెలిపాడు. ఝలక్ రెండేళ్ల క్రితం ఓ సినిమాకి అడ్వాన్స్ తీసుకున్నాని..ఫోటో షూట్ కూడా పూర్తయిన తర్వాత తనని పక్కన బెట్టి ఓ హీరో కుమారుడిని తీసుకున్నారన్నారు.

అనంతరం ఇచ్చిన అడ్వాన్స్ తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేసారుట. దీంతో కొపమొచ్చిన అరుణ్ అడ్వాన్స్ తిరిగి ఇవ్వకపోవడంతో ఇంటికి రౌడీలను పంపించి బెదిరించారని..అయినా తాను బెదరకుండా తనవైపు తప్పు ఉంటే ఇస్తానని..లేకపోతే ఇవ్వనని తెగేసి చెప్పేసరికి వెళ్లిపోయారని అన్నాడు. అలాగే పా రంజిత్ 'ఆటకత్తి' సినిమాలో అరుణ్ నే హీరోగా అనుకున్నారుట. కానీ అప్పటికి చేతిలో కొన్ని సినిమాలు ఉండటంతో ఆసినిమా చేయలేకపోయినట్లు తెలిపాడు. అలాగే తన జీవితంలో మర్చిపోలేని ఓ సంఘటన గురించి రివీల్ చేసాడు. ఉద్వేగం సినిమా చేస్తోన్న సమయంలో ఇంటి నుంచి తల్లి చనిపోయిందని తండ్రి నుంచి ఫోన్ వచ్చినప్పుడు తానెంతటి క్షోభకి గురయ్యాడో తెలిపారు. ఆ సమయంలో సినిమా షూటింగ్ కి రాలేనిన నిర్మాతకి ఎలా చెప్పాలో అర్దం కాక చాలా టెన్షన్ పడినట్లు తెలిపాడు. అలాంటి టెన్షన్ జీవితంలో ఏనాడు పడలేదన్నాడు. చేతిలో డబ్బు లేనప్పుడు ..చేసిన సినిమా ఫ్లాప్అయినప్పుడు టెన్షన్ కి గురి కాలేదని..తల్లి మరణం తనని ఎంతో కృాఎంగ దీసిందని కన్నీటి పర్యంతం అయ్యాడు.

# డైరెక్టర్లు ఫస్ట్ హాఫ్ అదుర్స్ క్లైమాక్స్ అట్టర్ ఫ్లాప్

బాలీవుడ్ తరువాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో సినిమాలు తీసే ఇండస్ట్రీ టాలీవుడ్. మన సినీ పరిశ్రమలో ఇప్పుడు చాలామంది డైరెక్టర్లు ఉన్నారు కానీ.. స్టార్ డైరెక్టర్లుగా వెలిగిపోతున్న వాళ్లతో ఓ తంటా వచ్చిపడుతోంది. వీళ్లు ఏ సినిమా తీసినా బడ్జెట్ లెక్కలు 50 దాటిపోతున్నాయి. హీరో స్టామినా ఎంతో, ఎంత రికవర్ చేయగలడు అనే అంచనాలు లేకుండా, తాము తీసిన ప్రతీ మూవీకి నిర్మాతలతో యాభై ఖర్చు పెట్టించేస్తున్నారు కొంత మంది దర్శకులు. దీంతో ఆయా హీరోల స్టామినా కంటే ఎక్కువ బడ్జెట్ పెట్టించడంతో.. సినిమాకి వసూళ్లు వచ్చినా చివరకు కాస్ట్ ఫెయిల్యూర్ అనిపించుకోవాల్సి వస్తోంది. మరి బడ్జెట్ లేకుండా క్వాలిటీ రాదా అంటే.. డైరెక్టర్ మారుతిని ఈ



విషయంలో ప్రశంసించాల్సిందే. తను తీసిన ప్రతీ మూవీకి.. బడ్జెట్ కంటే ఐదారు రెట్లు వసూళ్లు చేయగలిగాడు. వసూళ్ల సంగతి పక్కన పెట్టినా, తక్కువ ఖర్చులోనే ఎక్కువ క్వాలిటీతో ఔట్ పుట్ తేగలుగుతున్నాడు. మరి మారుతి లాంటి బడ్జెట్ కంట్రోల్ స్ట్రాటజీని మిగతా డైరెక్టర్లు కూడా అలవర్చుకుంటే.. టాలీవుడ్ లో హిట్ మూవీల సంఖ్య బాగా పెరుగుతుంది.



దాసరి నారాయణరావు... టాలీవుడ్ ఇండస్ట్రీ ఒక లవ్ స్టోరీలకు మరియు యాక్షన్ చిత్రాలకు మాత్రమే పరిమితం కాదు.కన్నీళ్లు పెట్టించే ఎన్నో సెంటిమెంటల్ సినిమాలకు కూడా పెట్టింది పేరు.అందుకే ఉదాహరణ చెప్పాలంటే దర్శక దిగ్గజాలైన దాసరి, కృష్ణ వంశి మరియు ఎస్వీ కృష్ణ రెడ్డి వంటి వారి గురించి ఖచ్చితంగా చెప్పుకోవాలి. కేవలం దర్శకత్వం మాత్రమే కాకుండా కథ, పాటలు, మాటలు కూడా అందించిన వ్యక్తి దాసరి.రాఘవేంద్ర రావు వంటి దర్శకుడితో తీవ్రమైన పోటీ ఉండేది.కళ్ళకు ఎంతో విందుగా ఉండే సినిమాలు అయన తీస్తే దాసరి మాత్రం మాటల్తో తూటాలు పేల్చేవారు. ఇకపోతే చివరి దశలో మాత్రం ఎన్నో ఫ్లాప్ చిత్రాలను తీశారు ఎర్ర బస్సు వంటి చప్పిడి సినిమాను సెకండ్ ఇన్నింగ్స్ లో తీసి అభిమానులను నిరాశ పరిచారు.
**ఎస్.వి. కృష్ణారెడ్డి...** మధ్య తరగతి కుటుంబాల్లో ఉండే ప్రేమను, బంధాలను తెరపైన చూపించి ప్రేక్షకుడి హృదయాన్ని కదిలించడం లో కృష్ణ రెడ్డి దిట్ట.అయన సినిమాలో మంచి నాణ్యమైన హాస్యం ఉంటుంది. విరామం తీసుకొని యమలీల 2 అంటూ సెకండ్ ఇన్నింగ్స్ లో వచ్చారు. అది సగటు కృష్ణ రెడ్డి అభిమానులను నిరాశ పరిచింది. ఇక ఇటీవలె విడుదలైన ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు అంటూ వచ్చిన చిత్రం చూసాక అయన మార్కు ఎక్కడ కనిపించక నాసిరకంగా అనిపించింది.

**కృష్ణవంశీ...**రామ్ గోపాల్ వర్మ శిష్యుడిగా ఈయనది ఒక భిన్నమైన పంథా. సహజమైన కథలతో, భిన్నమైన ఆలోచనలతో, కృష్ణ వంశి సినిమాలు తీస్తాడు. అయన తీసిన సంధూరం, ఖడ్గం, నిన్నే పెళ్లాడతా, మురారి వంటి చిత్రాలు దేనికదే ఒక భిన్నమైనవి. ఇన్ని మంచి చిత్రాలు తీసిన అయన పైసా , గోవిందుడు అందరివాడు, నక్షత్రం వంటి చిత్రాలు చూసాక ఆయనను మాత్రమే నమ్మి వెళ్లి థియేటర్ లో సినిమా చూసాక నిరాశ మాత్రమే చివరికి మిగులుతుంది.

రామ్గోపాల్ వర్మ... ఒకప్పుడు ఆయన సినిమాలంటే థియేటర్లు హౌస్ఫుల్ ఉండేవి. ప్రస్తుతం ఆయన సినిమాలన్నీ కూడా అర్థం పర్థం లేకుండా ఉంటున్నాయి. లస్ట్.. రొమాన్స్ తప్పించి లేదా బయెపిక్లు ఇవే ఆయన తీసే కథలన్నీ ఇకపోతే బయోపిక్ల విషయానికి వస్తే వాటిలో ఆయన ఎంత వరకు వారి నిజజీవితన్ని తెరకెక్కించారు అన్నది ప్రేక్షకులకు సందేహంగానే మిగులుతుంది. వర్మ తెరకెక్కించిన తాజా చిత్రం వ్యూహం. దివంగత నే వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణానంతరం రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితుల పై తీసిన చిత్రమిది. ఇక ఈ చిత్రం విషయానికి వస్తే అదేదో షార్ట్ ఫిల్మ్గా ఉందే తప్పించి కంటెంట్లో దమ్ము లేదు. అదేవిధంగా ఓ లైన్ ప్రకారం వెళ్ళలేదు.




వ్యూహమే అలా ఉండడంతో శపథం పూర్తిగా థియేటర్లలోనే విడుదల కాలేదు.

మెహర్ రమేష్... డైరెక్టర్ మెహర్ రమేష్ అనగానే చాలామంది శక్తి, షాడో, కంత్రీ అలాగే చిరంజీవితో తీసిన భోళాశంకర్ వంటి అట్టర్ ఫ్లామ్ సినిమాలే ఎక్కువగా గుర్తువస్తుంటాయి. కానీ అలా మూడు మరియు నాలుగు సార్లు జరిగితే ఆ డైరెక్టర్ని పెద్ద రాడ్ డైరెక్టర్ కింద ముద్ర వేస్తారు. ఈ కోవా కి చెందిన వాడే మెహర్ రమేష్ కూడా. తన డైరెక్షన్ తో బాహుబలి రేంజ్ ఊహలు కలిగించిన సినిమాలో మాత్రం ఎటువంటి కంటెంట్ ఉండదు. ఇక ఒక సినిమా ఫ్లాప్ అయింది కదా అని మరో సినిమాపై ఎక్కువ దృష్టి పెడతాడా అంటే అది ఉండదు. ప్రస్తుత కాలంలో ఎటువంటి టాపిక్స్ బాగా ట్రెండ్ అవుతున్నాయో వాటిని ఎంచుకోకుండా ఏదో చిన్న పిల్లల కథలాగా రాసుకుని దాంట్లో స్టార్ హీరోలను పెడుతూ వాళ్ళ ఖాతాలో ఒక్కో డిజాస్టర్ వేస్తున్నాడు.

ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు సూర్య కిరణ్. టాప్ డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న సూర్య కిరణ్ తాజాగా అనారోగ్య సమస్యలతో మరణించిన విషయం తెలిసిందే. పచ్చ కామెర్ల వల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచిన ఈయన మృతికి అసలైన కారణాలు ఇవే అంటూ సెన్సేషనల్ కామెంట్లు చేసింది నటి కరాటే కల్యాణీ. ఆయన మృతికి ఆయన మాజీ భార్య కళ్యాణీయే కారణం అంటూ వివరించింది. సూర్య కిరణ్ మరణం పట్ల కరాటే కళ్యాణి స్పందిస్తూ అసలు సూర్య కిరణ్ చనిపోవడానికి ఆయన అలవాట్లే. సూర్య కిరణ్ కు మందుతాగే అలవాటుతో పాటు సిగరెట్లు తాగే అలవాటు చాలా ఎక్కువగా ఉంది.వాటి వల్లే ఆయనకు అనారోగ్య సమస్యలు వచ్చాయి.రోజూ ఎక్కువగా సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం చేసే వారు.వాటి వల్లే ఆయన చాలా కాలంగా అనేక రకాల హెల్త్ సమస్యలతో బాధ పడుతున్నారు. ఆ కారణాలతో ఆయన మాజీ భార్య, హీరోయిన్ కళ్యాణీ వల్లే ఆయనకు ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది అని చెప్పుకొచ్చింది కరాటే కళ్యాణి. సూర్య కిరణ్ కు ఆమె విడాకులు ఇచ్చిన తర్వాత నుంచి చాలా డిప్రెషన్ లోకి వెళ్లిపోయారు. అందువల్లే తాగడం అలవాటు చేసుకున్నారు .కానీ సూర్య కిరణ్ ఇంత త్వరగా చనిపోతారని అసలు అనుకోలేదు.

ప్రస్తుతం వచ్చే యంగ్ డైరెక్టర్లు కూడా ఒక్క సినిమా హిట్ కొడుతున్నారు. సదరు ప్రేక్షకుడు తరువాత అదే ఎక్స్పెక్టేషన్స్తో థియేటర్లకి వెళితే మాత్రం రెండో సినిమాలో సరుకు ఉండడంలేదనే చెప్పాలి. మంచి కథలు వస్తే దర్శకుడు.. హీరోలతో సంబంధంలేకుండా హిట్ కొట్టిన కథలు ఎన్నో ఉన్నాయి.



# బిగ్‌స్టార్‌తో అనుదీప్

ఆ బిగ్ స్టార్ తో అనుదీప్.. అంత ఈజీ కాదు! యువ దర్శకుడు అనుదీప్ జాతి రత్నాలు సినిమాతో ఇండస్ట్రీ దృ్యాఎష్టినే గట్టిగానే ఆకర్షించాడు అతని కామెడీ టైమింగ్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది అంత ఈజీ కాదు! యువ దర్శకుడు అనుదీప్ జాతి రత్నాలు సినిమాతో ఇండస్ట్రీ దృ్యాఎష్టినే గట్టిగానే ఆకర్షించాడు అతని కామెడీ టైమింగ్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ మధ్యకాలంలో పెట్టిన పెట్టుబడికి అత్యధిక స్థాయిలో మంచి ప్రాఫిట్ అందించిన కామెడీ సినిమాల్లో జాతి రత్నాలు సినిమా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక బాహ్య ప్రపంచంలో కూడా అతనికి యువతలో అయితే మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అతను మాట్లాడే మాటలు చేష్టలు నార్మల్ ఆడియన్స్ కు చాలా దగ్గరగా ఉంటాయి. అందుకే ప్రముఖ నిర్మాతలు అతనితో సినిమాలు చేయడానికి చర్చలు అయితే జరుపుతున్నారు.

కానీ అనుదీప్ మాత్రం అనుకున్నంత స్థాయిలో అందరికీ వెంటనే గ్రీన్ సిగ్నల్ అయితే ఇవ్వడం లేదు. జాతి రత్నాలు సినిమా తర్వాత అతను చేసిన ప్రిన్స్ సినిమా కాస్త గట్టి దెబ్బ కొట్టింది. లక్కులో జాతి రత్నాలు సినిమాతో సక్సెస్ కొట్టాడు అనే కామెంట్స్ కూడా వచ్చాయి. ఇక నెక్స్ట సినిమాతో మాత్రం అనుదీప్ బాక్స్ ఆఫీస్ వద్ద స్ట్రాంగ్ గా సక్సెస్ కొట్టి చూపించాలి. ప్రస్తుతం లైనప్ లో అతనికే రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. నవీన్ పోలిశెట్టితోనే ఒక ి స ని ఎ ా చేయబోతున్నాడు. అలాగే రవితేజతో కూడా ఒక స్క్రిప్ట్ ఓకే కావాల్సి ఉంది. ప్రస్తుతం చర్చలో దశలోనే ఉన్న ఈ ప్రాజెక్టులలో ఏది మొదట స్టార్ట్ అవుతుంది అనే విషయంలో కూడా క్లారిటీ లేదు. ప్రశంసిస్తున్న నెటిజన్లు! అయితే అనుదీప్ పై ఇప్పుడు మెగాస్టార్ కూడా ఆసక్తిగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అతను పర్ఫెక్ట్ స్టోరీ సిద్ధం చేస్తే కనుక సినిమా చేయాలి అని మెగాస్టార్ ఆలోచన చేసినట్లు సమాచారం. ఇదివరకే రెండుసార్లు అనుదీప్ తో మాట్లాడిన మెగాస్టార్ స్టోరీ లైన్స్ గురించి కూడా అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మెగాస్టార్ చిరంజీవిని డీల్ చేయడం అంత సాధారణమైన విషయం కాదు అనేది అనుదీప్ కి కూడా బాగా తెలిసి ఉండవచ్చు. అనుదీప్ టైమింగ్ కి, మెగాస్టార్ టైమింగ్ కి ఎలాంటి కథ అయితే సింక్ అవుతుంది అనేది అసలు చిక్కుముడి. ముందు కథ విషయంలోనే చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఏమాత్రం తేడా కొట్టినా కూడా ఫలితం ఊహించని తరహాలోనే ఉంటుంది కాబట్టి ఒకటికి వెయ్యి సార్లు ఆలోచించుకున్నా తప్పులేదు. ముందుగా అతను రవితేజతో ఒక మంచి సక్సెస్ అందుకోవాల్సిన అవసరం కూడా ఉంది. రవితేజను హ్యాండిల్ చేయగలిగితే ఆ తర్వాత మెగాస్టార్ ఆలోచన లేకుండా అతనికి పిలిచి మరి అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. మరి అనుదీప్ మెగాస్టార్ ను ఎ విధంగా మెప్పిస్తాడో చూడాలి. ప్రస్తుతం మెగాస్టార్ విశ్వంభర అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.



# దళపతి సినిమాలో ఊహించని సర్‌ప్రైజ్

దళపతి విజయ్ 68వ సినిమాగా ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ ద టైం. సినిమా సెట్స్ మీద ఉన్న విషయం తెలిసిందే. వెంకట్ ప్రభు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నిర్మిస్తున్నారు. సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా ప్రశాంత్, స్నేహ, ప్రభుదేవ లాంటి వారు ఇంపార్టెంట్ రోల్స్ లో కనిపించనున్నారట. ఈ సినిమాలో మరో సర్ ప్రైజ్ కూడా ప్లాన్ చేశాడట డైరెక్టర్ వెంకట్ ప్రభు. సినిమాలో క్యామియో రోల్ లో స్టార్ హీరోయిన్ ని తీసుకున్నారట. సినిమాలో ఆమె పాత్ర చాలా సర్ ప్రైజింగ్ గా ఉంటుందని. ఆడియన్స్ అందరు ఆమె ని సినిమాలో చూసి షాక్ అవుతారని అంటున్నారు. ఇంతకీ ఆ పాత్రలో నటించేది ఎవరు అంటే చెన్నై చిన్నది త్రిష అని తెలుస్తుంది. దళపతి విజయ్ తో లాస్ట్ ఇయర్ లియో సినిమాలో నటించిన త్రిష మళ్లీ ఆయన చేస్తున్న సినిమాలో కూడా క్యామియో రోల్ చేస్తుంది. సినిమా లో త్రిష కూడా భాగం అవ్వడం ఆమె ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. విజయ్ తో ఆల్రెడీ హిట్ ట్రాక్ ఉన్న త్రిష తో మరో హిట్ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తుంది. ఇక ఈ సినిమా తర్వాత తెలుగు నిర్మాత డివివి దానయ్యతో కలిసి ఒక సినిమా చేయాలని చూస్తున్న విజయ్ ఆ తర్వాత రాజకీయాల్లోకి వెళ్లాలని ఫిక్స్ అయ్యాడు. ఈమధ్యనే ఆయన తన పార్టీ పేరును ప్రకటించాడని తెలిసిందే. సినిమా హీరోగా తమిళనాడులో తిరుగు లేని క్రేజ్ తెచ్చుకున్న విజయ్ ఇప్పుడు పాలిటిక్స్ లోకి అడుగు పెడుతున్నాడు. అయితే సినిమాలను పూర్తిగా మానేసి రాజకీయాల్లోకి వస్తాడా లేదా సినిమాలు చేస్తూ పార్టీని నడిపిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రశంసిస్తున్న నెటిజన్లు! విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా జూన్ లేదా జూలైలో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. సినిమా తమిళంతో పాటుగా తెలుగులో కూడా భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. విజయ్ డివివి దానయ్య కాంబినేషన్ లో సినిమాకు డైరెక్టర్ ఎవరన్నది మాత్రం ఇంకా అనౌన్స్ మెంట్ రాలేదు. చెన్నై మీడియా మాత్రం త్రివిక్రం డైరెక్షన్ లో దళపతి విజయ్ సినిమా ఉంటుందని హడావిడి చేస్తున్నారు. అయితే ఆ వార్తల్లో ఎంతవరకు వాస్తవం ఉంది అన్నది త్వరలో తెలుస్తుంది.














శరతులు వర్తిస్తాయి

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



షెఫాలి జరివాలా